www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
అస్త్రం
తెలుగు దినపత్రిక
మంగళవారం
19 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## టెక్ దిగ్గజం కొత్త రూల్.. జనవరి నుంచే అమలు!

ప్రముఖ టెక్ కంపెనీలలో ఒకటైన.. మైక్రోసాఫ్ట్ తన హైబ్రిడ్ పని నియమాలను మరింత కఠినతరం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఉద్యోగులు ఎక్కువ సమయం ఆఫీసులో ఉండాలని.. వారానికి మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని చెబుతోంది. ఈ రూల్ జనవరి నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి ఉద్యోగులు ఆఫీసుకు రప్పించడానికి.. మైక్రోసాఫ్ట్ అన్ని ఏర్పాట్లను చేస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను కంపెనీ సెప్టెంబర్‌లో విడుదల చేసే అవకాశం ఉంది. 2020 చివర నుంచి సౌకర్యవంతమైన పని జీవితాన్ని అందించిన మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు కొంత కఠినంగా వ్యవహరిస్తోంది. వర్క్ ఫ్రమ్ హోమ్ పాలసీ అమలు చేసిన తరువాత చాలామంది ఇంటి నుంచి పనిచేయడానికే అలవాటు పడిపోయారు. అయితే ఈ విధానానికి స్వస్తి చెప్పడానికి కంపెనీ తగిన ఏర్పాట్లను చేస్తోంది. ఇందులో భాగంగానే వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే కొత్త విధానం అమలు చేయడానికి సంకల్పించింది. చాలామంది ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి అలవాటు పడిపోవడం చేత.. మళ్ళీ ఆఫీసులకు రావాలంటే కొంత కష్టంగానే భావిస్తారు.

# దొంగ ఓట్లతోనే బీజేపీకి అధికారం



- 'తెలంగాణాలోనూ 'ఓట్ చోరీ'.. వారి భరతం పడతాం'
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం
- పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం
- మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు.
- రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు
- అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు
- ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది.

హైదరాబాద్

'బీహార్‌లోనే కాదు.. తెలంగాణలో ఓటు చోరీ చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఆ కుట్ర చేసేవారి భరతం పడదాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓట్ చోరీ అంశంలో తప్పు చేసినవారిని వదిలేసి..తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది. ఇది ఎంతవరకు న్యాయమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం రవీంద్ర భారతి వేదికగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్.. రాహుల్ గాంధీ ఆరోపణలకు ఏడురోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలన్న ఈసీ ఆదేశాలపైవిధంగా స్పందించారు. 'ఆనాడే బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరుతో చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసింది. ఆనాడు కోటపైకి వెళ్లి చూసి కోటను కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి - మిగతా3లో



## మోదీకి ఫోన్ చేసిన పుతిన్.. ట్రంప్‌తో చర్చల వివరాలు వెల్లడి

- ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారమే మార్గమని స్పష్టం చేసిన మోదీ
- పుతిన్-ట్రంప్ చర్చలను స్వాగతించిన భారత విదేశాంగ శాఖ
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపైనా చర్చ
- ఆగస్టు 21న మాస్కోకు భారత విదేశాంగ



## మరో యుద్ధం జరగొచ్చు

- అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!
- ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ హెచ్చరిక
- బలహీనంగా ఉంటే ఈ ప్రపంచంలో నలిగిపోతామని వ్యాఖ్య
- క్షిపణి, డ్రోన్, సైబర్ దాడుల సామర్థ్యం పెంచుకోవాల్సి ఉందని వెల్లడి

## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి



- డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలి
- వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలి : కేంద్రానికి సుప్రీం సూచన

## రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయింది
- ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టింది
- ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత, సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో పరిశ్రమలు తెలంగాణ నుంచి పారిపోతున్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయిందని విమర్శించారు. ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్‌ఎస్ శ్రమ.. - మిగతా3లో

## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి



- ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ
- రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం
- కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోంది
- వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైంది

హైదరాబాద్

చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించా లని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, - మిగతా3లో

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం

- 'వ్యోమిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నాం
- ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర
- 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుంది
- 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టాం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్

తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. - మిగతా3లో

## విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

- విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది
- రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలు



## ఉక్రెయిన్ పై ఆగని రష్యా దాడులు...

ఖార్కివ్‌పై డ్రోన్ దాడి... పలువురు మృతి

ఖార్కివ్‌లో నివాస భవనంపై రష్యా డ్రోన్ దాడి

పసికందుతో సహా ఐదుగురి మృతి, 20 మందికి గాయాలు

నిన్న కూడా క్షిపణి దాడి.. 8 మందికి గాయాలు

# తరిగొప్పుల మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు...

**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** పాపన్న గౌడ్ సేవలు మరువలేనివి ఎఎస్సై గుగులోతు శ్రీదేవి అన్నారు,,రైతులకు జరిగిన అన్యాయంపై నిజాంతో పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆ మహనీయుని సేవలు మరువలేనివని ఎస్సై శ్రీదేవి అన్నారు.మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోచయ్య గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎస్ఐ శ్రీదేవి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని ఆకాంక్షించిన వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన సూచించిన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జొన్న గొని శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి,కొండ కుమార్,చిలువేరు లింగం,తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్,అర్జుల మధుసూదన్ రెడ్డి, ముద్దసాని వెంకటరెడ్డి,దామెర ప్రభుదాస్,బత్తిని సురేందరు, వంగరామరాజు,ఆవుల శ్రీను,జాగిరి మల్లయ్య,కొయ్యడ



రాజు ./జాగిరి రాజు,తీగల లింగం, జాగిరి వెంకటేశ్వర్లు,వంగ భీమయ్య,భూష యాదగిరి,నేతుల సత్తయ్య,అంకం రాజారామ్,పలుచని రమేష్,తాళ్లపెల్లి శ్రీను,తీగల వినేష్,జాగిరి రంజిత్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ ,గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జనగామ పట్టణంలో ప్రధాన రహదారుల చౌరస్తాల యందు నీటి కులాలను వాటర్ ట్యాంకులను త్రాగునీటిని ఏర్పాటు చేయాలి

**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** నిజంగా సాటి మనిషిగా బాధపడి వ్రాస్తున్నది తప్ప ఎలాంటి దురుద్దేశం లేదు మాకు సమాజంలో మనలా జీవిస్తున్న మానవుని పరిస్థితిని వివరించే క్రమంలో మీకు విన్నవిస్తున్నాము జనగామ మున్సిపల్ కమిషనర్ కి మరియు గౌరవ జనగామ డిప్యూటీ కలెక్టర్ జనగామ లో నీటి కుళాయిలను ఏర్పాటు చేయండి త్రాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేసి దహార్తి తీర్చండి జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ కొయ్యడ రవి, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ దాహార్తి ఎక్కడ ఎవరు ఇవ్వరు సామాన్య మానవుడు త్రాగునీటి తాగాలంటే పది రూపాయలు చాయ్ తాగితే మాత్రమే ఇస్తారు మరి నిరాశ్రయులకు అనాధలకు ఎక్కడ దొరకవు ఎవరు ఇవ్వరు. ఇవ్వకపోతే వర్షపు నీటిని వడపట్టుకొని తాగుతున్న మతిస్థిమితం లేని అనాధ దయచేసి త్రాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయండి పేరుకే జనగామ జిల్లా దాదాపు మూడు నియోజకవర్గాల నుండి జనగామ జిల్లాకు ప్రతిరోజు నిత్యం 20వేల మంది వస్తూ వెళ్తుంటారు సిద్దిపేటకు సూర్యాపేటకు మధ్యలో హైదరాబాద్ వరంగల్ కు నడిబొడ్డున ఉన్న జనగామ జిల్లాలో గౌరవ జనగామ మున్సిపల్ కమిషనర్ గౌరవ జిల్లా కలెక్టర్ 5 రూపాయల భోజనం క్యాంటీన్ ను ప్రధాన రహదారులు యందు త్రాగునీటిని ఏర్పాటు చేయాలి అదేవిధంగా నిరాశ్రయులకు నైట్ షెల్టర్లను ఏర్పాటు చేయాలి వారికి దాతలు ఆహారం నీటిని బట్టలను అందిస్తారని దయచేసి సమాజంలో మనలా జీవిస్తున్న నిరాశ్రయులకు అనాధలకు అండగా ప్రభుత్వం ఆలోచన చేయాలని అదేవిధంగా ప్రజలు కూడా నిత్యం జనగామ జిల్లాకు వస్తూ వెళ్తూ ఉంటా రహదారుల యందు మూత్రశాలలు త్రాగునీటిని ముఖ్యంగా ఏర్పాటు చేయాలని నైట్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నాము



# రానున్న మూడు రోజుల్లో వర్షాలు ఉన్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**

**ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులతో సంప్రదింపులో ఉండాలి**

**తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలు లేదా కాజ్‌వేలను దాటకూడదు**

**సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి**

**మణుగూరు, ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలంలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు ప్రాంత గ్రామ నివాసి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి, నదులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర, రెవిన్యూ శాఖ, పంచాయతీ శాఖ, మున్సిపల్ శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని



తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కర్నే రవి విజ్ఞప్తి చేశారు.

# కార్మికుల క్యాంటీన్ల నిర్వహణపై ఆకస్మిక తనిఖీ చేపట్టిన జి యం పనితీరు అభినందనీయం

**ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలం ఏరియా ప్రగతినే ధ్యేయంగా నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన కోసం రేయింబవళ్ళు కష్టించి పనిచేసే కార్మికుల సంక్షేమం వారి ఆరోగ్య సంరక్షణ పట్ల ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమైన అంశం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. వర్షాకాలంలో క్యాంటీన్ నిర్వహణ, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాల పై క్యాంటీన్ నిర్వాహకులు తీసుకుంటున్న చర్యలపై ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ఏరియా అధికారులు డి జి యం రమేష్ తో కలిసి సోమవారం మొదటి షిఫ్ట్ లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2, కొండాపురం భూగర్భ గని క్యాంటీన్లను పరిశీలించిన ఆయన అక్కడి కార్మికులతో ఆయన స్వయంగా కలసి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 టి బి జి కె యస్ ఫిట్ సెక్రటరీ ముకేశ్ కుమార్ క్యాంటీన్ నిర్వహణలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల ఇబ్బందులను, అవసరమైన సౌకర్యాలను జి యం దృష్టికి తీసుక వెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన సమస్యల పరిష్కారంకు సంబంధిత అధికారులను ఆదేశాలు ఇవ్వడం




సంతోషకరమైన అంశం అని, ఈ సందర్భంగా ఆయనకు కార్మిక పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఏరియా నందు క్యాంటీన్ల నిర్వహణపై టి బి జి కె యస్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సంస్థ ప్రగతి, కార్మిక సమస్యల పరిష్కారం కోసం టి బి జి కె యస్ అన్ని వేళల అండగా నిరుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## గానుగుపహాడ్ గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం బెంబేలెత్తుతున్న గ్రామస్తులు



**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్రామస్థులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటికి వెళ్లాలంటే కుక్కల బెడదతో బెంబేలెత్తి పోతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి తమను సంరక్షించాలని కోరుతున్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా



**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు

## చివరి శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు.



**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం మరియు పోలీస్ స్టేషన్ వద్దనున్న శివాలయంలో, చివరి శ్రావణ సోమవారం సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచే భక్తులు భారీగా హాజరై, లింగాభిషేకానికి పంచామృతాలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను అయ్యగారు శివరాజు మరియు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు

## లక్ష్మి నరసింహ హాస్పటల్ హనుమకొండ ఆధ్వర్యంలో శ్రీరాములపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ...



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి**
**ఇల్లంతకుంట మండలం ( వినయ్ ) :** తేదీ 20 ఆగష్టు 2025 బుధవారం రోజున కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రం లోని శ్రీరాములపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో గ్రామా కారోబార్ వీరన్న చొరవతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు . కావున గ్రామంలో వున్నా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు . ఈ కార్యకరంలో బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన తదితరులు పాల్గొన్నారు


## ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఇల్లంతకుంట మండలం వినయ్** ఇల్లందకుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు జరుపుకొన్నాము ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు మోటపోతుల దేవేందర్ గౌడ్, తోడేటి జితేందర్ గౌడ్ పల్లెర్ల కొమరయ్య గౌడ్ తోడేటి రమేష్ గౌడ్ పైడిపల్లి వీరస్వామి గౌడ్ అరెల్లి తిరుపతి గౌడ్ రావుల రాజబాబు గౌడ్ తోడేటి సంజీవ్ గౌడ్ పైడిపల్లి లింగయ్య గౌడ్ కమ్మ గోని తిరుపతి గౌడ్ రావుల మదనయ్య గౌడ్ నల్గొండ రమేష్ గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## సర్దార్ సర్వాయి పాపన్న చిత్రం వేసిన రామకోటి రామరాజు

**375 వ జయంతి సందర్భంగా సబ్బుబిళ్ల మీద అద్భుత చిత్రం**




**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 18గజ్వేల్** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి శుభ సందర్భంగా సబ్బుబిళ్ళ మీద పాపన్న అద్భుత చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయి దౌడన్యాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడన్నారు. జనగామ జిల్లాలో సామాన్య కుటుంబంలో జన్మించి పేద ప్రజల పక్షాన నిలబడి అప్పటి దోపిడీ వ్యవస్థను ఎదిరించాడన్నాడు

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి





స్పెషల్ ఫోకస్ సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ..

జమ్మికుంట పట్టణంలో దేశిని కోటేశ్వర్ గౌడ్ ( కోటి ) ఆధ్వర్యంలో ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ...

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ( అఖిల్ ) :** జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి , ఆరెల్లి మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించరు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ .జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి . డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ , పొనగంటి మల్లయ్య పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేశిని కోటేశ్వర్ గౌడ్ ( కోటి ) మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించాము.సర్ధార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ బీసీ బహుజన కులాలను అణచివేస్తున్న సందర్భంలో భూస్వాములు %ద% పెత్తందారులు పై సర్ధార్ సర్వాయి పాపన్న తిరుగుబాటు చేసి బహుజన కులస్తులందరినీ ఏకం చేసి హైదరాబాద్ గోల్కొండ ఖిల్లా పై మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి వారిని ఓడించి గోల్కొండ సామ్రాజ్యాన్ని కొన్ని సంవత్సరాలు పాలించారు. సర్ధార్ సర్వాయి పాపన్న ఆయన ఆశయ సాధనను స్ఫూర్తిని మనం తీసుకోవాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేపేటలో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహంతో పాటు ఆ గుట్టను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు .జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఇట్టి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జమ్మికుంట పుర ప్రముఖులు సుంకరి రమేష్. పరశురాం .మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న గూడెపు సారంగపాణి. హమలు సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. శ్రీపతి నరేష్. పొన్నగంటి సారంగపాణి. దేశిని రాధా సదానందం. నాయకులు పూదరి రేణుక శివ తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి. బొంగొని సదానందం . సట్ల చిరంజీవి. చిలుముల రామస్వామి. వోజ్జ శీను . రామచంద్రం సంపత్ . యూత్ నాయకులు సునీల్ ఖలీల్ శివకృష్ణ . మున్సిపల్ సానిటరీ సదానందం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

**సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో రాజులపై తిరగబడ్డ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర .....**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘనాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్. చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. సర్వమ్మ అతడి తల్లి. అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు. అతను శివున్ని కూడా ఆరాధించేవాడు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు.పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ధూళిమిట్ట శాసనం ప్రకారం ఆగష్టు 18, 1650 నాడు పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించాడు. గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి ధూల్మిట్ట వీరగల్లు శాసనంలో ఇలా వుంది. “ బండిపోత గౌడ షాపూర్ ఖిలా పులి గౌడ యేబది రొడ్డి షబ్బారాయుడ, పొదరు పాపన్న గౌడ్బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించేవాడు. తల్లి సర్వమ్మకు ఒక్క కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పాపన్న వంశం శైవమతస్థులై (శివభక్తులు) (గౌడు కులం వారు అందరు కూడ) నిత్యం పూజలు సంప్రదాయాలను తరాలుగా వస్తున్న సంప్రదాయా జీవితాన్ని యుక్త వయసు వచ్చే నాటికి క్రమక్రమంగా వ్యతిరేకించాడు. ఇతర కులాల వారితో తిరిగేవాడు. వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్ పాపన్న ప్రధాన అనుచరులు. తల్లి సర్వమ్మ కోరికతో తాటిచెట్లు ఎక్కి (కలాలి) కల్లు గీయడం కులం పని చేయడం స్నేహితులు, పాపయ్య కల్లు తాగడం లోకం తీరు చుట్టుప్రక్కల జరుగుచున్న విషయాల గురించి చర్చలు గంటల తరబడి మాట్లాడుకునేవారు.

**హైదారాబాదు తురుష్క ఆగడాలు :**

పదహారవ శతాబ్దంలో బహమనీ సుల్తానేట్ ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది. గోల్కొండ కుతుబ్ షాహి రాజవంశం నియంత్రణలోకి వచ్చింది. వారు పాలించటానికి చాలా తేలికైన ప్రాంతాన్ని వారసత్వంగా పొందారు. ముస్లిం సైనికులు భూమి పన్నుల (రకాలు, శిస్తూ) వసూలు విధానంతో ప్రజలను చాలా హింసాత్మకంగా ఇబ్బందులకు గురిచేస్తూ, పీడించి, రకరకాల పేర్లతో శిస్తులు వసూలు చేసేవారు. కులాల, మతలా పేర్లతో కూడా శిస్తులు వసూలు చేసేవారు. అలాగే గౌడ కులం వారికి తాటిచెట్లకు పన్ను వేసారు. ముస్లిం సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో పాపన్న కల్లు అమ్ముకొనే మండువాలో తురుష్క సైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళనగా నవ్వుకుంటు వెళ్ళేవారు. రెండు, మూడు సార్లు అలాగే జరిగింది.

**సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ మొదటి తిరుగు బాటు ..**

తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని, కల్లు తాగి డబ్బులు ఇవ్వకున్నా, పాపన్న పెద్దగా పట్టించుకునే వాడు కాదు. తురుష్క సైనికులు నా వద్ద కల్లు తాగుచున్నారు. రాజు గారి సైనికులు అంటే చాల గౌరవనీయులు. అయినా సైనికులు రాజుగారికి శిస్తుల లెక్కలు అప్పగించాలి కదా, కల్లుకు డబ్బులు ఇచ్చిన లెక్క తగ్గును కద పొనీలే అనుకునేవాడు. ఒకరోజు సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్లిపోవుటకు సిద్దం అవుచుండగా, కల్లు మండువాకు వస్తున పాపన్న స్నేహితుడు ఒకరు “ధనరాసులు ఉన్నా కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్దం అయ్యారా” అని సరసంగా అన్నాడు.అందుకు తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసి ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న, తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించు గీత కత్తి, మారు కత్తిలో ఒకదానితో, ప్రాణ స్నేహితుణ్ణి తన్నుటకు కాలు ఎత్తిన సైనికుడి మెడ నరికాడు. దాంతో మిగాతా సైనికులు పాపన్న మీదికి యుద్దానికి రావడంతో, ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించాడు. ఇక అక్కడ మిగిలింది పాపన్న ప్రాణ స్నేహితులు, సైనికుల గుర్రాలు, వసూలు చేసిన రాజుగారి ధనరాసులు మాత్రమే. పేదవారిని పీడించి వసూలు చేసిన డబ్బులు వారికే ఉపయోగపడాలి అంటు పాపన్న స్నేహితులతో గుర్రాలతో, డబ్బులతో ఇంటికి చేరాడు. తురుష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు.అప్పటి నుండి తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో, పాపన్న అతని స్నేహితులతో కలసి తిరుగుబాట్లు ప్రారంభించాడు. అలా మొదలైన తిరుగుబాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బులు కూడా సమకూర్చుకున్నాడు. యుద్దవిద్యలు నేర్చుకున్నాడు. పేదవారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమోగింది. గ్రామాల్లోని యువకులు పాపన్న వద్ద సైనికులుగా చేరారు. వారికి యుద్దవిద్యలు నేర్పించి, అతి తొందరలోనే 3,000 మందిని సొంతంగా సైనికులుగా సమక్చూకున్నాడు. వారి దాడుల వల్ల కలిగే నష్టం కారణంగా వారిని స్థానిక జమీందార్లు (వంశపారంపర్య అధిపతులు -భూస్వాములు), ఫౌజ్దార్లును తరిమికొట్టారు.

**భువనగిరి కోటాపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు ..**

తెలంగాణాలో మ్గొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేధ్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని





బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది.

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రత్యేక కథనం ..**


1707లో ఔరంగజేబు మరణించిన తర్వాత బహదూర్ షా 63 సంవత్సరాల వయసులో ఢీల్లీ సింహాసనన్ని అధిష్టించాడు. ఆయన 2వ సోదరుడు ముహమ్మద్ కాంబక్ష్ గోల్కొండలో సింహాసనాన్ని అధిష్టించాడు. ఔరంగజేబు తరువాత రాజ్యాధికారానికి వారసుల మధ్య యుద్ధం సంభవించింది. ఔరంగజేబు చిన్న కుమారుడు రాకుమారుడు ముహమ్మద్ అజాం షాహ్ తనకుతానే చక్రవర్తిగా ప్రకటించి బహదూర్ షాతో యుద్ధం చేసి యుద్ధంలో మరణించాడు. మరొక సోదరుడు ముహమ్మద్ కాంబక్ష్ 1709లో మరణించాడు. గోల్కొండలో సింహాసనం సందీ కాల వ్యవస్థ ఆ సమయంలో గోల్కొండకోట సింహాసనాన్ని స్వాధీనపర్చుకొని ఏడు నెలల పాటు అధికారం చెలాయించాడు. ఈ తిరుగుబాటుతో ఆధునిక భావాలున్న బహదూర్ షా పాపన్నతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ప్రతి ఆరుమాసాలకు ఢిల్లీకి కప్పం చెల్లించాలి అనేది వారి ఒప్పందం. దానికి పాపన్న మొదట కప్పం చెల్లించి, ఆరు మాసాల కాలం తరువాత తనకు తానే చక్రవర్తిగా ప్రకటించి ఢిల్లీకి కప్పం చెల్లించలేదు. తన బావమరిది ఫౌజార్తో సహా- పాపన్న మరొక కోటను ముట్టడి చేస్తున్నప్పుడు వారి బందీలను తారుమారు చేసి కోటను స్వాధీనం చేసుకోగలిగారు. ఆ సమయంలో బహదూర్ షా గోల్కొండకోట ముట్టడి చేయడానికి అనేక వేల మంది బలగాలను పంపాడు. ఇది సుదీర్ఘమైన యుద్దంగా మారి, మార్చి 1710 వరకు కొనసాగింది. అప్పటికి పాపాన్న గెరిల్ల సైన్యం సంఖ్య సుమారు 12,000 కు రెట్టింపు చేశాడు. కనీసం 30,000 మంది సైనికులు,- అశ్వికదళం పదాతిదళం - స్థానిక భూస్వాములు సరఫరా చేస్తారు. యుద్దం జరుగుతున్న రోజుల్లోనే ఓ రాత్రి పాపాన్న బావమరిది చేత పట్టుబడ్డాడు. కొద్ది రోజుల తరువాత అతన్ని ఉరితీశారు. సాంప్రదాయిక వృత్తాంతాలు ఉరితీసే పద్ధతి శిరచ్ఛేదం అని, ఆ తరువాత అతని మృతదేహాన్ని ముక్కలుగా చేసి అతని తల ఢిల్లీకి పంపారని చెప్పారు. చరిత్రకారులు రిచర్డ్స్, రావు పాపన్న ప్రయత్నాన్ని “ద్వంద్వ తిరుగుబాటు” గా సూచిస్తారు చరిత్రకారులు మెట్కాల్ఫ్లు ఇతరులతో పాటు ఉపయోగించారు. మొఘల్ సామ్రాజ్యంలో చెలామణి అవుతున్న అధికారిక నివేదికలపై తన రచనలను ఆధారంగా చేసుకున్న సమకాలీన చరిత్రకారుని రచన కూడా ఉంది.

**స్పెషల్ ఫోకస్:**

గుట్ల అఖిల్ వంశీ సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ 9177480487

## జనగామ పాలకుర్తి రహదారిలో ఉన్న పటేల్ గూడెం వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జనగామ కలెక్టర్ ని కోరడం జరిగింది



**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ఈరోజు బీసీ సంక్షేమ సంఘం జనగాం 87 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగాం పాలకుర్తి రహదారిలో ఉన్న పటేల్ గూడెం వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, దాదాపు 20 రోజుల నుండి ఆర్టీసీ బస్సులు నడవక కుందారం కిష్టగూడెం చిటూరు ,ప్రజలు ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే నిర్మాణ పనులు చేపట్టి బస్ సర్వీస్ నడిపే విధంగా చూడాలని ఈ రోజు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గాడి పెళ్లి యాకన్న ,అమృతం వినయ్ కుమార్, గుగ్గిళ్ళ సోమరాజు మెహరాజ్, తదితరులు పాల్గొన్నారు


## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధిస్తాం



**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వ్యక్తి కాదని,బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఆయన పోరాట స్ఫూర్తిని సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిబద్ధతను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాటి అణచివేత పాలనను ధైర్యంగా ఎదిరించి,తన సైనిక బలంతో అప్పటి పాలకులను గడగడలాడించిన ధీరుడు పాపన్న అని కొనియాడారు ఆయన త్యాగాలు పోరాటాలు అజరామరమైనవని తెలిపారు.అనంతరం బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ బహుజనుల హక్కుల కోసం పోరాడుతుందని అణగారిన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యమని అన్నారు.పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యం స్థాపన దిశగా ముందుకు సాగుతామని తెలియచేసారు.సమాజంలో అసమానతలు అన్యాయాలను రూపుమాపి,అందరికీ సమాన అవకాశాలు లభించేలా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్,నాయకులు రాజశేఖర్,తాండ్ర సిద్దులు,చిలుముల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు.



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో సైదాపూర్ రోడ్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర బీసీ సంఘంనాయకులు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు గౌడ్ పంజాల తిరుపతి గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, చిట్టంపల్లి నాగరాజు గౌడ్, సొల్లు మహేందర్, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మార్త రవీందర్, తాండవరం విష్ణుమూర్తి, రజక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ శ్రేణిలో ఖని సొసైటీ బ్యాంక్



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 18** గోదావరిఖని జై భీమ్ నగర్ లోని గోదావరి అర్బన్ మల్టీ స్టేట్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నాందేడ్ గోదావరిఖని శాఖ బంగారు రుణ సదుపాయంలో ప్రథమ స్థానం సాధించింది. గోదావరి అర్బన్ మల్టీస్టేట్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నాందేడ్ 12వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ట్రోఫీ ప్రధానోత్సవ కార్యక్రమంలో బంగారం రుణము లో ప్రథమ, ఓవరాల్ రుణాల్లో ద్వితీయ స్థానాలు సాధించడం పట్ల ఖని శాఖ మేనేజర్ బలరాం రెడ్డికి ట్రోఫీ, రూ.5వేల నగదును గోదావరి అర్బన్ మల్టీస్టేట్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నాందేడ్ చైర్మన్ రాజశ్రీ హేమంత్ పటేల్, ఎండి ధనుంజయ్ తంబేకర్ లు చేతుల మీదుగా ప్రధానం చేశారు. ప్రథమ స్థానం సాధించడం పట్ల గోదావరిఖని శాఖ బ్యాంక్ సిబ్బంది శ్రీధర్, వినీత,రాకేష్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణిలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ఆగస్టు 18, 2025 పెద్దపల్లి కలెక్టరేట్ సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే వ్యక్తి సోమవారం కలెక్టరేట్లో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. బండి సతీష్ తండ్రి మధునయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ప్రాథమిక పాఠశాలలో గత 45 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 26 స్వాతంత్ర దినోత్సవం రోజున తన తండ్రి విధి నిర్వహణలో విషపురుగు కాటు వేయడంతో అస్వస్థతకు గురై కరీంనగర్ ఆస్పత్రులో చేర్పించామని, ఆరోగ్యం విషమించడంతో, 29 తేదీన వరంగల్ ఎంజీఎం కి తరలించగా, చికిత్స పొందుతూ, అక్కడే మృతి చెందాడని. విధి నిర్వహణలో చనిపోవడంతో, తమ కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో మృతదేహంతో, మృతుని బంధువులు ఆందోళన చేపట్టడంతో అధికారులు ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని మాట ఇప్పిచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చకపోను, ఆఫీసులో చుట్టూ తెప్పించుకుంటున్నారని, ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నాడు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ న్యాయం జరగడం లేదని, ఆందోళన చెంది సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్న, ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే స్పందించిన అధికారులు 108 కి ఫోన్ చేసి సతీష్ ని



చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు,

# మార్వాడీల జోలికి వెళ్తే ఖబర్దార్

**మార్వాడీలు ఈ దేశ పౌరులు**

**ఈ దేశం లో ఎక్కడైనా నివసించే హక్కు మార్వాడీలకు ఉంది**

**రోహింగ్యాల గురించి మాట్లాడే దమ్ము ఉందా**

**బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి**

ఈ మద్యకాలంలో ఇద్దరు మనుషుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గొ బ్యాక్ అనీ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం జరుగుతుంది అని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు,ఇటువంటివి తెలంగాణ కే కాదు దేశానికి కూడా మంచిది కాదు అని ,మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసి పోయారు రాజ్యాంగం ప్రకారం ఈ దేశ పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు అలాగే నచ్చిన వ్యాపారం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది ఈరోజు కొత్తగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదం తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉంది కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక ఆనందం పొందాలని ఇదంతా చేస్తున్నారు కోమటోళ్లు సామాజిక స్మగ్లర్లు అని మాట్లాడి పుస్తకాలు రాసిన వల్లే ఈరోజు మార్వాడీలను నిందిస్తూ వాళ్లని చెడుగా చూసే ప్రయత్నం చేస్తున్నారు అసలు ఇద్దరు వ్యక్తుల మధ్యలో జరిగిన గొడవని అంతటితో వదిలేయకుండా సమాజంలో కల్లోలమ్ సృష్టిస్తున్నారు, తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర గుజరాత్ అలాగే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్కడ వ్యాపారాలు చేసుకోవడం లేదా అదే కూలి పనులు చేసుకోవటం లేదా అదే విధంగా మార్వాడిలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే తప్పేంటి.మార్వాడిలు మన వాళ్ళను వ్యాపారంలోకి రావొద్దని అంటున్నారా లేదు కదా అలాంటప్పుడు ఇబ్బంది ఏముంది. మన వాళ్ళు వ్యాపారం పెట్టి వారికంటే క్వాలిటి మెంటానెస్ చేయండి వారికంటే రూపాయి తగ్గియండి. అంతే కాని మార్వాడి గోబ్యాక్ అనడం పొరపాటు. అదే హిందూ సమాజం



కులవృత్తులుగా భావించే మంగలి, ఆరెకటిక, చెప్పుల వ్యాపారం,వంటివృత్తులకు ఈరోజు అదే బంగ్లాదేశ్ నుంచి మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యాలు చేసుకోవడం లేదా వాళ్లను ఎదురించే దమ్ము మీకు ఉందా హిందూ సమాజం లో ఈ రకం గా వివక్షని సృష్టిస్తున్న వాళ్లను వదలబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. కోమటోళ్ళు సామాజిక స్మగ్లర్లు అన్న వల్లే ఈరోజు మార్వాడీ గో బ్యాక్ అనడం హాస్యాస్పదం


# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న విజయ్ కుమార్

**కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయండి**

**భూ కబ్జాలు, అవినీతి, బెదిరింపులు, అక్రమాలు**

**ఆధారాలతో పిసిసి చీఫ్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు**

**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 18గజ్వేల్** భూ కబ్జాలు, అక్రమాలు, అవినీతి, కులం పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న విజయ్ కుమార్ అలియాస్ కొమ్ము యాదగిరిని పార్టీ సభ్యత్వం నుండి తొలగించాలని కోరుతూ సోమవారం రోజున గజ్వేల్ కాంగ్రెస్ నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రతిరోజు బిఆర్ఎస్, బిజెపి నేతలతో అంటకాగుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, ఎంపీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ప్రచారం చేసి నట్లు స్పష్టం చేశారు. అయితే తన ఎస్సీ సెల్ అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని గ్రామాల్లో భయభ్రాంతులకు గురిచేస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నట్లు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తెచ్చారు. డిసిసిబి ఎన్నికల్లో సైతం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి అభ్యర్థులను విత్ డ్రా చేయించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా కొండపాక శివారులోని భూమిని ఓ మహిళను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోగా, జప్తి నాచారం శివారులో ప్రభుత్వ భూమి కబ్జా చేసి అనుచరులచే నిర్మాణాలు చేపట్టడం, తిమ్మారెడ్డిపల్లి లోని ప్రభుత్వ భూమి అక్రమనకు యత్నం తదితర చేపట్టినట్లు చెప్పారు. మండలంలో అమాయకులు, కాంగ్రెస్ నేతలను తన కులాన్ని అడ్డం పెట్టుకొని బెదిరింపులకు పాల్పడడం, తదితర చర్యలతో పార్టీ ప్రతిష్టకు మచ్చ తేస్తున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా పాల్గొనలేదని చెప్పారు. అంతేకాకుండా డిసిసి ఆధ్వర్యంలో సిద్దిపేట నుండి గవర్నర్ కార్యాలయం వద్దకు చేపట్టిన పాదయాత్రలో ఏ రోజు కూడా పాల్గొనలేదని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీన డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సిద్దిపేటలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సందర్భంలో కొంతమందిని రెచ్చగొట్టి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం, ఆయన వాహన కాన్వాయిపై దాడి చేయించడం, దిష్టిబొమ్మలు తగలబెట్టించడం సంఘటనలకు పాల్పడినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ



అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, పరశురాం, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కృష్ణ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, లింగారావు, సుఖేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య గౌడ్ తో పాటు తాజా మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డియాదగిరి నేతలు అజ్గర్ గుంటుకు శ్రీను కర్నకర్ రెడ్డి గాడిపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ డప్పు గణేష్ జూపల్లి లక్ష్మణ్ రాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22 న వేతనాల పెంపుదలకై ఛలో ప్రజా భవన్ విజయవంతం చెయ్యండి

**- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపు.**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగస్టు 18** సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఓసీపీ వన్ ఎస్ అండ్ పి సి. బేస్ వర్క్ షాప్ సెక్షన్ లో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ నాయకులు( టీ యు సి ఐ)పెద్దపల్లి ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాజేందర్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ లు హాజరై మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పట్టించుకోలేదు అని విస్మరించాయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నాయి అని జేఏసీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ను సింగరేణి యాజమాన్యం ను విమర్శించారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని 22జీవో ను గెజిట్ చేసి అమలు చెయ్యాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేసారు ఈ నెల 22 వ తేదీన జరిగే ప్రజా భవన్



కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## రామానుజవరం నుండి పగిడేరుకు రాకపోకలకు అంతరాయం

**జాగ్రత్త చర్యలు చేపట్టిన అధికారులు**

**మణుగూరు ఎమ్మార్వో నరేష్, సిఐ నాగబాబు, ఎస్సై రంజిత్, ఆర్ ఐ గోపి**

**మణుగూరు, ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలం గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రామానుజవరం నుండి పగిడేరు వెళ్లే మార్గంలో వాగులు రహదారి పైనుంచి భారీ వరద నీరు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని గమనించిన



అధికారులు మణుగూరు ఎమ్మార్వో నరేష్, సిఐ నాగబాబు, ఎస్సై రంజిత్, ఆర్ ఐ గోపి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా గేట్లు ఏర్పాటు చేసి రహదారిపై రాకపోకలను నిలిపివేశారు. అత్యవసర పరిస్థితులలో తగు జాగ్రత్తలు పాటించాలని వరద నీరు తగ్గేంతవరకు ఈ మార్గంలో ప్రయాణం చేయరాదని ప్రజలకు అధికారులు సూచించారు.

## జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ ధర్నా

**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం** దిన పత్రిక అంగన్వాడీ టీచర్స్ కి గవర్నమెంట్ ఇచ్చినటువంటి ఫోన్ లో 2జి డేటా ఇవ్వడం వల్ల డేటా స్లో గా ఉండి ఇబ్బందులకు గురవుతున్నామని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేసారు, అధికంగా పని ఇచ్చి స్లో గా ఉన్న ఫోన్ ఇవ్వడం వల్ల పని చేయడం చాలా ఇబ్బందికరంగా ఉందని, అలాగే మోషన్ ట్రాకర్ ఆప్ లో ఫోటో కాప్చర్



కాక ఓటీపీ రాక అర్ధ రాత్రి వరకు ఉద్యోగాలు చేసే పరిస్థితి ఉన్నదని ఇలా ఇబ్బందులు పడుతున్నామని అలాగే ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని, విద్యా బోధనా బాధ్యతను అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఇవ్వాలని విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు చెల్లించాలని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదని ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పలు డిమాండ్లు చేసారు లేకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామని అంగన్వాడీ టీచర్లు తెలిపారు

## గాంధీ భవన్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 18** గౌడ జాతి ముద్దు బిడ్డ బహుజన నాయకుడు బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన తొలితెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్బగా గాంధీభవంలో గజ్వేల్ మాజీ మ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల్ అంధక్షులు సుఖేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజా గౌడ్, నరేష్ గౌడ్, నర్సాగౌడ్, పాల్గొనడం జరిగింది.

## సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా బహుజన కవి సమ్మేళనం



**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన బహుజన కవి సమ్మేళనం నిర్వహించారు.తొలుత సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులు కవితలను వినిపించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కవులు కళాకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జి కృష్ణ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర, వారు చేసిన పోరాటం, పాపన్న కట్టిన కట్టడాలు మొదలగు అంశాల మీద ప్రసంగించారు. ఈ కవి సమ్మేళనంలో కవులు లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరా చారి, అయిలా సోమ నరసింహచారి, మాన్యపు భుజేందర్, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్,అంకాల సోమయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ డాక్టర్ వేముల సదానందం, విజేందర్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ...

**హాజరైన జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ .**

**పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది సిఐ రామకృష్ణ గౌడ్ .**

**పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటిన సీఐ రామకృష్ణ గౌడ్ .**

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ హాజరుకాగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని



పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు పాపన్న స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని ఆయన తెలిపారు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు దొరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని



కొనియాడారు పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య ఉపాధ్యాయులు బలరాం కుమారి స్పందన విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి.

**అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్సే...**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

**ధర్మపురి ప్రతినిధి:- అస్త్రం( ఆగస్టు 18)పెగడపెల్లి:**రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని దాన్ని అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి అంబేద్కర్ గారిని రాజ్యాంగాన్ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ చేసిన చేస్తున్న కుట్రలను బయటపెట్టాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అంబేద్కర్ వాదులను కోరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఒక వర్గం మెప్పుకోసం అత్యధిక సార్లు సవరించి అంబెద్కర్ ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని 1962లో భారత పార్లమెంటుకు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ గారి పై నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి అంబెద్కర్ గారికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఎన్నికల్లో ఓడగొట్టి అడుగడుగునా అవమానించిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ గారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్,35 మైనారిటీ కమిషన్, వక్ఫ్ బోర్డు లాంటి అంశాలు లేవని అన్నారు. 1975లో భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చేర్పించి అంబేద్కర్ గారిని అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ గారి మీద అంత ప్రేమ ఉంటే 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ప్రకటించి ఎందుకు ప్రధానం చేయలేదని ప్రశ్నించారు. 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాకనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు భారతరత్న ప్రధానం చేసి వారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఆవిష్కరించి అంబేద్కర్ గారు పుట్టిన, చదివిన, మరణించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అంబెద్కర్ గారికి అరుదైన గౌరవం ఇచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26 రోజును రాజ్యాంగ దినోత్సవంగా అధికారికంగా జరిపించి అంబేద్కర్ గారి జయంతిని ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసి ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటింపజేసిన ఘనత కూడా మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు.అందుకని దేశంలోని మేధావులు విద్యావంతులు అంబేద్కర్ వాదులు ఈ విషయాలను గమనించి రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని నెత్తిన పెట్టుకొని



చేస్తున్న దుష్ప్రచారాన్ని కుట్రలను అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని అన్నారు..

# పెద్దపెల్లి జిల్లాలో ప్రవేశించిన రేజంగుల రాజ్ కలశయాత్ర,

**సామాన్యుని అస్త్రంన్యూస్ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు18** పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజింగ్ల రాజ్ యాత్ర ను పెద్దపెల్లి జిల్లా పరిధి దుబ్బపల్లి నుండి యాత్రను ఎదుర్కొని 60 కార్లతో సుల్తానాబాద్ చేరుకుగా సుల్తానాబాద్ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో 100 మంది మహిళతో మంగళహారతులతో ఘన స్వాగతం తెలిపారు అనంతరం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వరకు చేరుకొని నినాదాలు చేసిన యాదవ సంఘం నాయకులు అనంతరం కలిశానికి పూలమాలలు సమర్పించి అక్కడి నుండి ర్యాలీగా బస్ స్టాండ్ వైపు నుండి గోదావరిఖని రూటు వెంట బయలుదేరిన యాత్ర ఈ సందర్భంగా యాత్ర పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ మారం తిరుపతి యాదవ్, జాతీయ కౌన్సిలర్ మెంబర్ సధినేని మహేందర్ నాథ్ యాదవ్,పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని రాజేందర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడవేణి ఓదాలు, మాట్లాడుతు 1962లో భారత్ చైనా యుద్ధంలో దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన 114 మంది యాదవ వీర యోధుల స్మార్నార్థం అహిరా (యాదవ్) రెజిమెంట్ స్థాపించినట్టు వెల్లడించారు ఈ కలశ యాత్ర బీహార్లో 123 రోజుల క్రితం ప్రారంభించగా సోమవారం రోజు పెద్దపల్లి కి చేరుకుంది, ఈ యాత్రకు పెద్దపెల్లి జిల్లా వాస్తవులైన కొలుముల దామోదర్ యాదవ్ కెనడా నుండి వారికి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు శిలారపు పర్వతాలు యాదవ్, నవీన్ యాదవ్, బత్తిని లచ్చయ్య, నూనెటి సంపత్ యాదవ్,



గుండేటి ఐలయ్య యాదవ్,తాత రాజన్న, ఆవుల ఎల్లయ్య, జంగ మహేందర్, ఆవుల లత, ఆవుల మహేష్, మెంద మహేందర్ తదితరులు పాల్గొన్నారు,

# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**- విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి నిబంధనలకు లోబడి నడుచుకోవాలి**

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్**

**ఆన్లైన్ లింక్**
https://policeportal.tspolice.gov.in/index.htm

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 18** ఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ %https://policeportal.tspolice.gov.in/index.htm % ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి



అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

## ఏడో వార్డు సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం:

**మాజీ కౌన్సిలర్ విజయకృష్ణ. కాలనీవాసులు**




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఆగస్టు 18 కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణ కేంద్రంలోని ఏడో వార్డులో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో కాలనీలో స్వచ్ఛభారత్ లోపించిందని నడవడానికి వీలులేని రోడ్డు గుంతల మాయంగా మారి దుర్వసన దోమలు ఎక్కువగా ఉన్నాయని దీర్ఘకాలిక వ్యాధులతో అనారోగ్యం పాలవుతున్న కాలనీ వాసులు దీనికి సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ విజయకృష్ణ తెలిపారు. కాలనీలో అనేక శునకాలు ,ఎక్కువ ఉండడం వలన చిన్నారులు, పెద్దవారు కూడా ఒంటిగా నడవలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే సంబంధిత అధికారి మున్సిపాల్ కమిషనర్ చర్య తీసుకుని కుక్కల బెడద నుండి రక్షించాలని వారు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో పోలోజు బ్రహ్మచారి, రామస్వామి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మ నాయక్, డాక్టర్ వెంకటేష్, గుజ్జరి శ్రీనివాస్, తోట నందు, విజయ్ నాయక్, శ్రీను చారి, శివ చారి, ఆదిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి




**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానం ప్రకారం జనగామ జిల్లాను వెంటనే ప్రకటించాలని అలాగే పాపన్న పేరు మీద జనగామలో మ్యూజియం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పడం జరిగింది అలాగే గత ప్రభుత్వం పాపన్న జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించిందని ఈ ప్రభుత్వం హైదరాబాదులోని ట్యాంక్బండ్ మీద పాపన్న విగ్రహం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే జనగామ పట్టణం లోనికి ప్రవేశ హైదరాబాదు రోడ్డుకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ విగ్రహాల ఏర్పాటుకు కృషిచేసిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ని ప్రత్యేకంగా ఈ జయంతి కార్యక్రమం సందర్భంగా అభినందిస్తూ కృతజ్ఞత తెలియజేస్తున్నామని కనులగీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి అన్నారు ఈకార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య బాల్నే వెంకట మల్లయ్య కంకటి రాజయ్య జిల్లా ఉపాధ్యక్షులు జనగాని శ్రీనివాస్ బండపల్లి శంకరయ్య బసవగాని మహేందర్ బూడిది చంద్రశేఖర్ సురుగు రాజేష్ యాదండ్ల పరంధాములు బుసుగుంపుల సమ్మయ్య తదితరులతోపాటు గోప సీనియర్ నాయకులు కన్నా పరుశరాములు గౌడ సంఘం సీనియర్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గోపా జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు మరియు జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## (వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడో అని ఏళ్ళ తరబడి ఎదురు చూసి, అలసిపోతున్న గంటవానిపల్లి గ్రామస్తులు)

**( సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలోని గంటవానిపల్లి గ్రామంలో కురిశిన అకాల వర్షాల వల్ల వాగువచ్చి ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రతి 5దు సంవత్సరాలకి ఒకసారి ప్రభుత్వాలు మారుతున్నాయి గాని, మా గ్రామం లో ఎలాంటి మార్పు రావడం లేదు.ప్రజల ఆరోగ్యం క్షీణించిన గ్రామంలోనే చనిపోవాల్సిందే గాని గ్రామం దాటి హాస్పిటల్ కి వెళ్ళలేని పరిస్థితి. ప్రభుత్వాలకు గంటవానిపల్లి గ్రామంలోని ప్రజల ఓట్లు కావాలి గాని గ్రామం పరిస్థితి పట్టించుకోవడం లేదు. ఈ పరిస్థితి ఇప్పటినుంచి కాదు గత వంద సంవత్సరాల నుంచి మా గ్రామ పరిస్థితి ఇలానే ఉంది ఏ ప్రభుత్వం వారు మా గోడు పట్టించుకోలేదు ఎటువంటి మార్పు లేదు. దయచేసి రేపటి తరాల కోస మైన మాకు ఒక వంతెన కట్టించవలసిందిగా గంటవానిపల్లి గ్రామ ప్రజలందరూ నమస్కరించి వేడుకుంటున్నాం.



# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్

**ఆశలత అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**




**జనగామ,ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సమావేశం జనగామ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు ఈర్రి అహల్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆశలత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి గృహలక్ష్మి మహాలక్ష్మి గృహజ్యోతి వినసంపైన పేర్లతో పథకాలు పెట్టి ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ఒక్కటి తప్ప మిగతావన్నీ ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు గ్యాస్ సబ్సిడీ రెండు మూడు నెలలు సబ్సిడీ వచ్చింది తర్వాత సబ్సిడీ రావడం లేదన్నారు మహిళలకు గృహినికి 2500 ఇస్తామని చెప్పి నేటికీ అది ఊసే లేదన్నారు వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు వితంతువులకు కొత్త పెన్షన్లు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఏమైంది అన్నారు ఉచిత బస్సు సౌకర్యం పెట్టినందుకు మహిళలుగా సంతోషిస్తున్నాం కానీ బస్సులు పెంచకపోవడంతో బస్సుల్లో మహిళలు రద్దీ ఎక్కువ అవ్వడంతో ఘర్షణలు పడే కొట్టుకునే వీడియోలు తీసి మహిళలను కించపరిచే విధంగా హేళన చేసే విధంగా పరిస్థితి ఉందన్నారు కావున బస్సులు సంఖ్య పెంచి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని అన్నారు హారులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆర్గ్యారంటీలన్నీ సంపూర్ణంగా అమలు చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో వచ్చే స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో మహిళలు మిమ్మల్ని ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండి షబానా జిల్లా కమిటీ సభ్యులు బండ రమా దేవి చింతల శ్రీలత మానేపల్లి నిర్మల కొండ వరలక్ష్మి కే మనీ శ్రీపతి మమత పరుష లక్ష్మి పాల్గొన్నారు

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి**

**మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సీఐ నాగబాబు**

**మణుగూరు, ఆగస్టు 18 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం డి.ఎస్.పి రవీందర్ రెడ్డి గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు**

గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలిగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

**జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్**

నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు మణుగూరు మండల గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

**భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.**

అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో




వ్రాసి సంతకం చేస్తారు.

**అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.**

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా 100 నంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి సూచించారు. 24గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా 100 నంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి సూచించారు.

# సర్దార్ సర్వాయ్ పాపన్న 375 వ జయంతి వేడుకలు

**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 18 గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు అర్పించిన గజ్వేల్ గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయు పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత అన్నారు. గజ్వేల్ చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ. సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఈయన చేసిన కృషి చరిత్రలో నిలిచింది. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ఒక ప్రతీక. నాటి కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను కావాలని ప్రజాస్వామ్యక స్పూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయం. విశ్వ కీర్తి పొందిన ఆయన గొప్పదనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జేజేల వెంకటేశం, గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్, పంజలా గణేష్ గౌడ్, రాజా మల్లా గౌడ్, జె.బలరాం గౌడ్, జె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్,జె.శ్రీనివాస్ గౌడ్, నక్క.రేగొండ గౌడ్, రాములు గౌడ్, నర్సింలు గౌడ్, తిరుపతి గౌడ్ , ఏ. సుధాకర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లేశం గౌడ్,కే.అర్జున్



గౌడ్, తాళ్ల నాగరాజు గౌడ్, రాములు గౌడ్,గుర్రం దేవేందర్ గౌడ్,ఏం శ్రీనివాస్ గౌడ్,బి.స్వామి గౌడ్, అప్కారి శ్రీధర్ గౌడ్, నర్సా గౌడ్, రాజుగౌడ్, బాలరాజు గౌడ్, భాను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## (నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు )



(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక పలనాడు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) నరసరావుపేట పట్టణం నందు తెర్లగొర్ల వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు,వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిని పరామర్శించిన గిద్దలూరు నియోజకవర్గ వై.ఎస్.ఆర్ సిపి నాయకులు)

**పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి**



(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ ) ప్రకాశం జిల్లా,గిద్దలూరు పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కుడికాలు ఫ్రాక్చర్ అయిన న్యూస్ విలేకరి షేక్ ఖాజా హుస్సేన్ ను సోమవారం అతని నివాసానికి వెళ్లి గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరి ఖాజా హుస్సేన్ ఆరోగ్య పరిస్థితుల గురించి డిగితెలుసుకున్నారు .విలేకరిని పరామర్శించిన వారిలో వైఎస్ ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబుని ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. మరోపక్క జిల్లాలోనీ బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. కాగజ్ నగర్ లో పలువురిని అరెస్టు చేసి కేరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు భూములు సాగు చేసే రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించే గొంతును ప్రజలకు మద్దతుగా నేడు కాగజ్ నగర్ అటవీ డివిజన్ కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యే హరీష్ బాబు పిలుపునివ్వడంతో నేడు సోమవారం ఉదయం 5 గంటలకు అరెస్ట్ చేసి కెరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు అన్నారు. అరెస్టైన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు దోని శ్రీశైలం, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యక్రమ కోఆర్డినేటర్ గోలెం వెంకటేశం, బిజెపి సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు సిందం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా జిల్లా కౌన్సిల్ సభ్యులు వికాస్ గారామి పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్ తదితరులు ఉన్నారు.కాగజ్‌నగర్ అటవిశాఖ కార్యాలయం ముట్టడికి బీజేపి పిలుపు నివ్వడంతో పోలీసులు సోమవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు బీజేపి నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబును హౌజ్ అరెస్ట్ చేశారు. కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ముట్టడికి వస్తున్న మహిళలు, యువకులు, గ్రామస్తులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు చేసే దమనకాండకు ఎమ్మెల్సీ దండే విఠల్ వత్తాసు పలుకుతూ బీజేపి నేతలను అరెస్ట్ చేయించడం తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. ఎమ్మెల్సీ దండే విఠల్ ఒకసారి ఇటుకలపహాడ్ గ్రామానికి వెళ్లి చూడండి, ప్రజలు మీపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో తెలుస్తుంది. వారికి నిలువనీడ లేక, బతుకు దేరువు కష్టమై గ్రామాన్ని వదిలే పరిస్థితి నెలకొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోడు పట్టాలు ఇస్తామని చెప్పలేదా?" అని ప్రశ్నించారు. అలాగే, "జీవో నెం.49 తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై కాంగ్రెస్ నేతలు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ కి ఇక్కడి పరిస్థితులు వివరించామని వారి అనుమతితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇటుకలపహాడ్ సమస్యలను పరిష్కరించామని చెబుతున్న అధికారులపై మండిపడుతూ ? "అక్కడ మూడు వందల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. ఊరు వదిలి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అటవిశాఖ అధికారులు అత్యుత్సాహంగా ప్రదర్శిస్తున్నారు. పోడు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం" అని ప్రకటించారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన తెలపడం హక్కు. కానీ ప్రజలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం అన్యాయం అని తీవ్రంగా విమర్శించారు.

## రామాంతాపూర్ ఘటన

## బాధితులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం

**హైదరాబాద్ :** నగరంలోని రామాంతాపూర్‌లో కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకల్లో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతుల సంఖ్య ఆరుకు చేరుకుంది. రథానికి కరెంట్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. రామాంతాపూర్ ఘటనలో మృతుల కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రికి వెళ్లిన శ్రీధర్ బాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రామంతాపూర్ ప్రాంతంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు.



# వేరే ఏదైనా పని చూసుకోండిరా బాబు

సోషల్ మీడియా వల్ల ఎంత ఉపయోగం ఉందో అంతే అనర్థాలు కూడా ఉన్నాయి. చాలామంది అదేపనిగా నెగిటివ్ కామెంట్స్ పెడుతుంటారు. విపరీతంగా ట్రోల్స్ చేస్తుంటారు. సెలబ్రిటీలు వీటి బారిన ఎక్కువగా పడుతుంటారు. కొందరు వీటిని లైట్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఘాటుగా స్పందిస్తుంటారు. ఇప్పుడు అలానే 'మన్మథుడు' హీరోయిన్ కూడా బ్యాడ్ కామెంట్స్ పెట్టేవాళ్లకు అదిరిపోయే రిప్లై ఇచ్చింది. 'ఇద్దరు పిల్లల తల్లివి, కాస్త పద్ధతిగా ప్రవర్తించు.. 20 ఏళ్ల పిల్లవేం కాదు నువ్వు.. సర్జరీ చేసుకోకముందే బాగుండేదానివి, ఇప్పుడు బక్కపలుచగా ఉన్నావ్. ఇలాంటి కామెంట్స్ పెట్టే బదులు వేరే ఏదైనా పని చూసుకోండి. ఎందుకంటే వీటి వల్ల మీరు ఎలాంటి వాళ్లో అర్ధమవుతోంది. అవును నాకు ముడతలు ఉన్నాయి. ఇప్పటివరకు సర్జరీలు చేసుకోలేదు. ఫిల్లర్స్ కూడా పెట్టించుకోలేదు. బొద్దుగా ఉన్నప్పుడు నాకే ఇబ్బందిగా అనిపించేది. ఇప్పుడు ఓకే కదా? జీవితంలో ఏం చేయడానికైనా టైమ్ అంటూ లేదు. కలలు కనండి. మీకు సంతోషాన్ని కలిగించే పని మాత్రమే చేయండి' అని అన్షు తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. యూకేలో పుట్టి పెరిగిన అన్షు.. 15 ఏళ్లకే ఇండస్ట్రీకి వచ్చింది. నాగార్జున 'మన్మథుడు' సినిమాతో పరిచయమైంది. తొలి మూవీతో హిట్ కొట్టింది. కానీ తర్వాత చేసిన రాఘవేంద్ర, మిస్సమ్మ చిత్రాలు ఫెయిలవడంతో తిరిగి యూకే వెళ్లిపోయింది. సైకాలజీలో మాస్టర్స్ చేసి సొంతంగా క్లినిక్ పెట్టుకుంది. 2011లో 24 ఏళ్ల వయసులోనే సచిన్ సాగర్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వీళ్లకు ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అయితే చాన్నాళ్ల తర్వాత తెలుగులో 'మజాకా' మూవీతో అన్షు రీఎంట్రీ ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్షు రీఎంట్రీ సినిమా రిలీజ్ కాగా హిట్ కాలేదు. దీంతో ఈమె తిరిగి యూకే వెళ్లిపోయింది. అయితే గత కొన్నిరోజులుగా తన ఇన్ స్టా పోస్టుల్లో వస్తున్న నెగిటివ్ కామెంట్స్‌పై ఇప్పుడు సెటైరికల్‌గా స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.



గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి



# థియేటర్స్‌లో ఉండగానే ఓటీటీలోకి..!

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లేటెస్ట్ మూవీ కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. కూలీ సినిమాలో సూపర్ స్టార్ తో పాటు అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సత్య రాజ్, అమీర్ ఖాన్, సౌబిన్ ఇలా చాలా మంది నటించారు. ఆగస్టు 14న కూలీ సినిమా విడుదలైంది. విడుదలకు ముందు ఈ సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ దగ్గర నుంచి టీజర్, ట్రైలర్ సినిమా పై అంచనాలు భారీగా పెంచేసింది. కానీ సినిమా విడుదలైన తర్వాత మాత్రం కూలీ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. సినిమాలో సూపర్ స్టార్ అదరగొట్టినా కూడా కూలీ సినిమా ప్రేక్షకులను అంతగా మెప్పించలేకపోయింది. ఇక కూలీ సినిమా ఇప్పటికే భారీగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమా రూ. 200కోట్లవరకు వసూళ్లు రాబట్టింది. ఇక కూలీ సినిమా రిలీజ్ రోజే ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన వార్ 2 సినిమా విడుదలైంది. దాంతో రెండు సినిమాల మధ్య క్లాష్ వచ్చింది కానీ ఆ సినిమా కూడా మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే కూలీ సినిమా ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. త్వరలోనే కూలీ సినిమాను ఓటీటీలో రిలీజ్ చేయనున్నారని తెలుస్తుంది. ఇక కూలీ సినిమా ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. అలాగే కూలీ సినిమాను సెప్టెంబర్ 27న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. అయితే హిందీ వర్షన్ మాత్రం రిలీజ్ కు లేట్ అవుతుందని తెలుస్తుంది.సినిమా ఓటీటీలో విడుదలైన వారం రోజుల తర్వాత కూలీ హిందీ వర్షన్ ను విడుదల చేయనున్నారట. త్వరలోనే దీని పై క్లారిటీ రానుందని తెలుస్తుంది. ఓటీటీ రిలీజ్ కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇక కూలీ సినిమా కలెక్షన్స్ పరంగా కుమ్మేస్తుంది. తొలి రోజే దాదాపు రూ. 151 కోట్ల గ్రాస్ రాబట్టి కోలీవుడ్ ఇండస్ట్రీ రికార్డుగా నిలిచింది.



# థియేటర్స్ షేక్ అవ్వాల్సిందే..!

## అల్లు అర్జున్ సినిమాలో స్టార్ హీరోయిన్ పవర్ ఫుల్ పాత్ర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో దూసుకుపోతూన్నాడు. మొన్నటివరకు టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకడైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. సుకుమార్ డైరెక్షన్ లో అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా అంచనాలను మించి సంచలన విజయం సాధించింది. పాన్ ఇండియా రేంజ్ లో విడుదలైన అన్ని భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. బన్నీ ఊర మాస్ అవతార్ లో అదరగొట్టారు. అల్లు అర్జున్ నటనకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ఇక ఆతర్వాత విడుదలైన పుష్ప 2 సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. పుష్ప 2 సినిమా ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియాట్ చేసింది. ఇక ఇప్పుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. మొన్నామధ్య అట్లీ సినిమా కు సంబందించిన ఓ వీడియో వదిలారు. ఆ వీడియోలో అల్లు అర్జున్ అట్లీ కలిసి హాలీవుడ్ మేకర్స్ ను కలవడం.. వీఎఫ్ఎక్స్ టీమ్ తో మాట్లాడటం చూపించారు. సినిమా హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని ముఖ్యంగా సూపర్ హీరోల కాన్సెప్ట్ తో మూవీ ఉంటుందని ఓ వీడియో ద్వారా చెప్పకనే చెప్పారు మేకర్స్. దాంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ సినిమా పై ఇప్పటికే చాలా రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారని అంటున్నారు. అంతే కాదు అల్లు అర్జున్ కు జోడిగా దీపికా పదుకొనె హీరోయిన్ గా నటిస్తుంది.ఈ అమ్మడితో పాటు మరో ముగ్గురు హీరోయిన్స్ కూడా ఉంటారని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తున్నారని ఇప్పుడు ఫిలిమ్ సర్కిల్స్ లో వార్త చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే రమ్యకృష్ణ చాలా మంది హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. అలాగే బాహుబలి సినిమాతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారని ఇన్ సైడ్ టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

# దొంగ ఓట్లతోనే బీజేపీకి అధికారం

-మొదటిపేజీ తరువాయి

చేస్తామని చెప్పాం. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించింది. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలా శాసనం

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది.అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు.ఐదు నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?.

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు?.నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించగలరా?. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు.

రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది.

విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే.అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం.మీ ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, రాహుల్ గాంధీది. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసింది. అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.దొంగ ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతోంది.బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారు. తప్పు చేసినవారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది.ఇది ఎంతవరకు న్యాయం. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తాం. అక్కడే కాదు.. ఇక్కడ కూడా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారు. అందరం కలిసికట్టుగా ఓట్ల చోరీకి పాల్పడేవారి భరతం పడదాం' అని వ్యాఖ్యానించారు.

## రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా అని కేటీఆర్ మండిపడ్డారు.

**ఇదొక "చెత్త" సర్కారు!**

రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు కేటీఆర్ "ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం "ఆర్ఆర్ ట్యాక్స్" వసూళ్లలో బిజీగా ఉన్నారు! ' అని విమర్శించారు.

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

**హైదరాబాద్:** రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలను సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. గాయపడ్డ వారికి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు.. రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా పడిపోయారు. ఈ క్రమంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

# డైరక్ట్ ఫైట్‌కు దిగిన రాజగోపాలరెడ్డి



**నల్గొండ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలో ఫ్రస్ట్రేషన్ పీక్స్ కు చేరుకున్నట్లు కనిపిస్తుంది. తనకు మంత్రి పదవి దక్కకపోవడానికి అసలు కారణం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గట్టిగా భావిస్తున్నారు. కాంగ్రెస్ లో చేరిందే ఆయన మంత్రి పదవి కోసం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని గట్టిగా ఆశించారు. అందులోనూ కాంగ్రెస్ హైకమాండ్ తనకు అనుకూలంగా ఉందని ఆయన నమ్మి భారతీయ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి చేరారు. 2018 ఎన్నికల్లో మునుగోడు ఎన్నికల్లో గెలిచినా తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాలను నిరసిస్తూనే ఆయన పార్టీ పదవికి రాజీనామా చేశారు. బీజేపీలో చేరి తిరిగి ఉప ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. దీంతో ఆయన 2023 ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. అయితే తొలి విడత మంత్రివర్గం ఏర్పాటు సమయంలోనే తనకు మంత్రి పదవి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశించారు. కానీ మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉంచడంతో మలి విడత మంత్రి పదవి వస్తుందని భావించారు. ఢిల్లీకి వెళ్లి తన పరిచయాలను ఉపయోగించి లాబీయింగ్ చేసుకుని మరీ వచ్చారు. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ తో పాటు తనకు కూడా మంత్రి పదవి దక్కుతుందని భావించారు. ఆఫ్ ది రికార్డుగా మాట్లాడుతూ తనకు హోం మంత్రి పదవి అంటే ఇష్టమని కూడా ఆయన వ్యాఖ్యానించారంటే మంత్రి పదవిపై ఎంత మక్కువో ఇలా చెప్పకనే అర్థమవుతుంది. అయితే అదే సమయంలో సీనియర్ నేత జానారెడ్డిపై కూడా ఆయన ఆరోపించారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతుంది జానారెడ్డి అని ఆయన కుండబద్దలు కొట్టి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే మలి విడతలోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కానీ ఆయనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి వరించింది. ముగ్గురికి మాత్రమే అవకాశం ఇచ్చింది. దీంతో ఆయన ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. గత కొంతకాలంగా ఫ్రస్టేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించకుండా విమర్శలు చేస్తున్నారు. ట్వీట్లు కూడా పెడుతున్నారు. కానీ తాజాగా రేవంత్ రెడ్డిపై విమర్శలను నేరుగా చేస్తున్నారు. బిల్లుల చెల్లింపులలో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు. పదవులు మీకే..పైసలు మీకేనా...అంటూ నిష్టూరమాడారు. పదవులు తీసుకోండి.. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పైసలు ఇవ్వండి..అంటూ మా మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దంటూ వ్యాఖ్యానించారు. ఇంతకుముందు వరకూ రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ఈ సారి మాత్రం నేరుగా ఆయన పేరు ప్రస్తావించి మరీ విమర్శలు చేయడం అధికార పార్టీలో చర్చనీయాంశమైంది. .. దీన్ని బట్టి చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇక నేరుగా వార్ కు సిద్ధమయినట్లే కనిపిస్తుంది. కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇవ్వకపోవచ్చన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే ఏది ఏమైనా.. హైకమాండ్, పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నప్పటికీ అన్నింటికీ తాను సిద్ధంగానే ఉన్నట్లు ఆయన కనపడుతున్నారు. అందుకే తెగించి మాట్లాడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలే చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆ వ్యాఖ్యలను పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన మీడియాకు చెప్పారు. అయితే క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయం కాదన్నది అందరికీ తెలుసు. ఇది పార్టీ హైకమాండ్ తీసుకోవాల్సిన నిర్ణయం. అది తేలాలంటే మరోమూడేళ్లు గడిచిపోవాల్సిందే తప్ప ఎటువంటి చర్యలుండవన్న ధీమా కోమటిరెడ్డి అనుచరుల్లో కనపడుతుంది. తర్వాత రాజెవరో? ఏమో? అన్న రీతిలో ఉంది.

# 23తర్వాత ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేడు ఉదయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధత, ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధించిన గడువుపై చర్చించారు. సెప్టెంబర్ చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించనున్నారనే దానిపై ఓ క్లారిటీ వచ్చేందుకు కీలకంగా భావిస్తున్న ఖంఅ సమావేశం తేదీ ఖరారుపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సెప్టెంబర్ నెలాఖరులోపు ఎన్నికలను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా తేలకపోవడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ అంశాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లో జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ సమావేశాన్ని నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు.ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు వంటి ప్రముఖులు పాల్గొన్నారు. పీఏసీ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 16, 17 వ తేదీల్లో పీఏసీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా అది కుదరలేదు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సెప్టెంబర్ చివరినాటికి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కానందున కోర్టును గడువు కోరతామని పరోక్షంగా సంకేతాలిచ్చారు. పీఏసీ సమావేశంలో మెజారిటీ సభ్యుల అభిప్రాయాల ప్రకారం ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. దీంతో అధికార పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతుందా లేక వాయిదా కోరుతుందా అనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై క్షేత్రస్థాయిలో ప్రజలు, ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాలు లేకపోవడం వల్ల నిధుల విడుదల జరగడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు పీఏసీ సమావేశం వైపు ఆసక్తిగా చూస్తున్నారు. పీఏసీ సమావేశం తర్వాత అధికార పక్షం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది

## మోదీకి ఫోన్ చేసిన పుతిన్.. ట్రంప్‌తో చర్చల వివరాలు వెల్లడి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై జరుగుతున్న శాంతి చర్చల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం ముఖ్య వివరాలను, తన విశ్లేషణను మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ మొదటి నుంచి విశ్వసిస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ దిశగా జరిగే అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫోన్ కాల్ అనంతరం ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసినందుకు, అలస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం వివరాలను పంచుకున్నందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారం కోసం భారత్ నిలకడగా పిలుపునిస్తోంది. ఈ విషయంలో జరిగే అన్ని ప్రయత్నాలకు మద్దతిస్తుంది. రాబోయే రోజుల్లో మా మధ్య చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సంభాషణలో ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పలు ద్వైపాక్షిక అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. గత వారం అలాస్కాలోని ఆర్కిటిక్ వారియర్ కన్వెన్షన్ సెంటర్‌లో పుతిన్, ట్రంప్ మధ్య దాదాపు మూడు గంటల పాటు చర్చలు జరిగాయి. ఈ భేటీలో కొంత పురోగతి సాధించినప్పటికీ, తక్షణమే కాల్పుల విరమణపై ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఈ చర్చలపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందిస్తూ, "పుతిన్, ట్రంప్ మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతిస్తోంది. శాంతి స్థాపనలో వారి నాయకత్వం ప్రశంసనీయం. చర్చలు, దౌత్యం ద్వారానే ముందుకు సాగడం సాధ్యం" అని ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఈ నెల 8వ తేదీన కూడా పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, ఉక్రెయిన్ పరిణామాలపై చర్చించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ఈ నెల 21న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాస్కోలో పర్యటించనున్నారు. అక్కడ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశమై వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై జరిగే అంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

## మరో యుద్ధం జరగొచ్చు...

మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో ఎప్పుడైనా మరో యుద్ధం సంభవించవచ్చని ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత కీలకమైన సైనిక సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే తమ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ఇరాన్ ప్రస్తుతం శాంతియుత పరిస్థితుల్లో లేదని, యుద్ధ వాతావరణంలోనే ఉందని సఫావీ స్పష్టం చేశారు. "మేము శాంతి ఒప్పందంలో లేము, యుద్ధ స్థితిలో ఉన్నాము. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో మాకు ఎలాంటి ఒప్పందం లేదు. మరో యుద్ధం జరగవచ్చు, ఆ తర్వాత బహుశా యుద్ధాలు ఉండకపోవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రపంచంలో బలహీనంగా ఉన్న దేశాలు నలిగిపోతాయని, అందుకే ఇరాన్ తనను తాను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ, దాడితో పాటు దౌత్య, మీడియా, క్షిపణి, డ్రోన్, సైబర్ రంగాల్లోనూ ఇరాన్ శక్తివంతంగా మారాలని సూచించారు. "మేము సైనికులుగా అత్యంత దారుణమైన పరిస్థితులను ఊహించే ప్రణాళికలు సిద్ధం చేస్తాం" అని యాహ్యా రహీమ్ సఫావీ తెలిపారు. ఈ వేసవిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల తర్వాత ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. జూన్‌లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు టెహ్రాన్‌లోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ సెంటర్లు, ఇతర స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడులతో ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. తమ దేశాన్ని నాశనం చేయాలనుకుంటున్న ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి ముప్పును తొలగించేందుకే ఈ ఆపరేషన్ ప్రారంభించామని ఆయన అన్నారు. అదే సమయంలో, 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో జూన్‌లో ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న మూడు ప్రధాన అణు కేంద్రాలపై దాడులు చేసినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ కూడా ధృవీకరించింది. తాజాగా ఇరాన్ చేస్తున్న హెచ్చరికలతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ భయాలు నెలకొన్నాయి.


## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

-మొదటిపేజీ తరువాయి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు.

## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి

-మొదటిపేజీ తరువాయి



కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. "అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటంతోపాటు నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి"అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.